# తల్లి గోదావరి

పల్లవి :	ఉప్పొంగి పోయింది గోదావరి ... తాను

తెప్పున్న ఎగసింది గోదావరి ..ఉప్పొంగి..

చరణం:	కొండల్లో ఉరికింది

కోనల్లో నిండింది

ఆకాశ గంగతో హస్తాలు కలిపింది ..ఉప్పొంగి..

చరణం:	వడులలో గర్వాన

నడలలో సుడులతో

పరవళ్ళు త్రొక్కుతూ

ప్రవహించి పోయింది ..ఉప్పొంగి..

చరణం:	నర మానవుని పనులు

శిరమొగ్గి వణికాయి

కరమెత్తి దీవించి

కడలికే నడిచింది ..ఉప్పొంగి..

రచన
అడవి బాపిరాజు గారు

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com